ఒకే
పక్షరేము కంపు
ఓ యింటు



ప్రతి వత్తిళము మీద 100% వడ్డీబడి

వీనస్ వాచ్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

7. కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా : మద్రాసు బ్రాంచి : ఎస్ప్లనేడ్, మద్రాసు. బ్రాంచీలు, చీఫ్ ఏజన్సీ ఆఫీసులు, హిందూదేశమంతటను, విదేశములలోనకలవు.

25-3-44 రాజా డైమండ్ ఇండస్ట్రీ వారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON — KAMADHENU MARK — CHEMICAL DIAMONDS

REGISTERED

Prompt attention to V. P. P. orders.

ప్రస్తుతకాలపు నవీనతగలవు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించి కొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, : : తిరుచినాపల్లి.

పార్టనర్లు : { ఎం. రామస్వామి కెట్టిశెట్టి, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రపిళ్లై.

దగ్గు

ఉబ్బసము

ఆయాసము

మొదలగు

అన్ని శ్లేష్మ వ్యాధులకు

అన్ని కాలములయందును, అమోఘముగ పనిచేయును.

"కాశ్మీర్ దగ్గులపొడి"

వెల సీసా 1-కి రు. 2-0-0

అన్ని చోట్ల దొరకును.

సోలు ఏజంట్లు:—

"గిరిజా కంపెనీ,"

రాజమండ్రి.

కథలుగాథలు

(శేష పేజీ తరువాయి)

ఆయన సంతోషించి తన వండులంలో పక్క జవ్వాదాపరేక్షైస్తవనేవాలయం కట్టుటకు వెయ్యి రూపాయలు పంపి పత్రికలు తరవాత కొద్దిరోజులకు మహారాయల వారి దర్శనం చేయినారు. వీరు పంకరు పక్క దివిరాయమహారాయులవారి దర్శనం చేసిన దృశ్యాన్ని గురించి జారిన్ ఆఫీ ఫాదరుగారు ఇలాగ వర్ణించియున్నారు:—

చాలా సోవానాలు యిక్కడ. పల్లెలో ఒక చిన్నసభామందిరంలో ఒక రత్నకంబళముమీద మహారాయలవారు ఒక దిండుకు ఆనుకుని కూర్చుని వున్నారు. ఆయనపక్కనే యువరాజు గారు కూర్చుని వున్నారు. అతడు చాలా చిన్నవాడు సుందరరూపి. ఆవతలపక్క యువరాజు గారికి యెదురుగా చక్రవర్తిమామగారైన ఓ బరాయలవారు వారితమ్ముడూ కూర్చున్నారు.

మహారాయలవారు పసుపు పచ్చని గుడ్డలను ధరించి వున్నారు. తక్కిన ప్రభువులందరు మామూలుగా చేసేలాగుననే ఫాదరీలు కూడా జోహారులుచేసి నిలిచియుండగా వారినిగురించి ఓబరాయలగారివల్ల ఇవరకే వినియున్నందువల్ల మహారాయలవారు సూర్యోదయమువలెనే ఈ ఫాదరీలరాకతిమకు చాలా ఆనందకరముగా నున్నదనిన్నీ వారిని తగినటుల సత్కరించి పంపవలసినదనిన్నీ సెలవిచ్చారు. అంతట ఫాదరీలు మహారాయలవారికి వందనము లర్పించి తాము తెచ్చిన బహుమతులను సమర్పించారు. (సశేషం)



గర్భశత్రుత్వం

[కథ]

శ్రీ జయంతి కుమారస్వామి

నన్ను వెర్రిపోస్తూన్నాట్ట రామదాసు. శీనికోటీవు అనిపించుకున్న మా బడాయం బయటపడ్డాబాగుండును. మేము ఏమీ కానిపనులుచేసే దెబ్బలాడుకోలేదు. అతను నన్ను అనేమాటలు అన్నీ నాకూ తెలుస్తూనే ఉన్నవి. పెళిమదాటితే పృథివిదాటదా? ఇన్నాళ్లూ నేనూ సహించాను. ఇకదాచను. జరిగింది బయటపడేస్తాను. దాసు ఓపాయింత్రం మాయింటికొచ్చాడు! బా, అన్నాను. అతను నీళ్లు కారుతూన్నాడు.

ఏం అల్లాపున్నావన్నాను. నిట్టగార్చి, ఈ కరువులో నెగ్గలేను. ఉరెట్టుకుంటే బాగుండేటట్టువుంది అన్నాడు. నేను చాలా నొచ్చుకున్నాను. కాస్తనేపు ఆగి అతనే అన్నాడు. ఒరేయి, స్వామీ! యీవూళ్లో యీకాటకం ధరల్లో-ముప్పైరోజులూ జత్తర దీయడం ఎల్లాగురా? అని అడిగాడు. చేబదులు కొచ్చాడు కొబోలనిపించింది. నా దగ్గం ఫదిరూపాయలుఉన్నై. పోనీలో అయిగుతీసి కెళ్తాడు కొబోలనుకున్నాను.

"ఊరి నిండా చేబదుళ్లు, యింట్లో చూద్దామా, సర్వమంగళం." అన్నాడు. నేను జాగ్రత్తగా వింటున్నాను. యిందాక జరిడా—అన్నాడు రామదాసు.

ఏమి జరిగిందేమి లే? అన్నాను నేను.

"నాభార్య వారంరోజులవాడు, మా పక్కయింట్లో కాఫీపొడుం, పంచదారా అప్పుతెచ్చింది, ఇనాళపొద్దునతీర్చింది.

"ఐతే"

"తీసికెళ్లే బప్పుడు ఉన్నచొరవ తీర్చేప్పుడు వుండదు. ఘుమ ఘుమలాడే కాఫీ పొడుంతీసికెళ్లి, చింతగింజలపొడుం ఇచ్చింది అని అవిడపనిచేసే దాంతో అందిట" అన్నాడు దాసు.

'నేనొక్కటి చెప్తాను వినరా అన్నాను.'

ఓరకళ్లతో చూచాడు దాసు.

ఈ ఆడవాళ్లు యిలాంటిలేకి విషయాల్లో మరీ ఇరుకుగా మాట్లాడతారు. పోనిద్దూ-పిల్లల్లూటలూ పిల్లూనూ అన్నాను. మనం మూత్రం మండాముట్రా, ఎవరన్నా కనబడటం తరహాయి, 'కాఫీతాగుదాంరా' అని పిలుస్తాం. అవతలివాడు కాఫీకి మొగం వాచి ఉన్నాడన్నది గమనించినటు బతుకు తెరువు తెలియని నాబోటివాళ్లు యిన్నివిధాలా మాటలుపడాలిసిందే- అన్నాడు. నవ్వొచ్చింది. కష్టమూ వేసింది. ఇంతలోనే నా భార్య కాఫీతెచ్చింది. ఉభయులమూ తాగాము. సిగిరెట్లు అంటించాము.

"ఒరే-జాగ్రత్తగా ఉండేది ఎలాగురా ఇక్కడ" అని వాడే ప్రశ్నవేశాడు.

—ఇక్కడ అంటే మద్రాసులో అని అర్థం.

"నాకు మట్టుకు ఏమి తెలుసురా?" అని నేన్నమాట నిజమే.

"నీ కేంరా, బాంకుల్లో నిలవేస్తున్నావు?" అని వాడు అన్నాడు.

'నా బాంకుబుక్కు తెచ్చియిచ్చాను. 18 రూపాయలువుంది. అవాళ్ళ తారీఖు 12. ఏం నాన్నాలూ-అని అన్నాను.

"మరో బాంకులో ఎంతుందో?" అన్నాడు.

నవ్వాను. లక్షంబావు బాంకుల్లో నిలవ వేసే ఎస్టేటువుంటే- తెలుసువాణ్ణి, నౌకరీ చెయ్యడానికి వస్తానా? యింటిమీదారం!

దాసు మరీ ఇకిలా ప్రారంభించి ఎల్లా ఉరా యీ యిదీ అంటూ మొహం ఆదోనూదిరిగా పెట్టేసరికి నేనే అంగుకున్నాను.

"నాన్నీ! నేచెప్పినట్లువింటా?"

"అ, మరినీ అంతేవాణ్ణి దే మూలి!"

నవ్వాను.

"నేను ఏంచేస్తున్నానో' చెబుతాను" అన్నాను.

"ఊ."

"తీరం రాగానే సేవింగ్స్ బాంకులోట్టు."

"ఊ."

"యింటి అద్దె, యింటోకి సామగ్రి అంతా ఒక్కసారి ఒక్క ఆదివారాన తెచ్చేసెయ్—"

"అయ్యబాబో—స్టోర్సువాడికే నేను ఓ నెలజీతం బాకీ" అన్నాడు దాసు.

"అదే వొచ్చినచిక్కు. నువ్వేమో తింగరంగా అని తిరుగుతావు. మీ అవిడేమో-శీలకర్ర కోమాటూ, ఆవాలకోసారీ, బెల్లానికోమాటూ పిల్లాణ్ణి పంపిస్తుంది. వాడు ఎంత రాస్తే అంతా. పైగా పద్దు పద్దులేకుండా పెరుగుతుంది" అన్నాను.

"అడే, అదే" అన్నాడు దాసు.

"ఇహ చిల్లర విషయాలు ఎగేయడం నేర్చుకో—"

"అంటే" అన్నాడు.

"ఇల్లు గడిచే వస్తువులు నెల్లాళ్లకు యింటో వుంటయ్యా, పనిచేసీదానికి, పాలవాడికీ, కదంబందానికీ, చిల్లర మల్లర బాకీలకూ నాలుగుసార్లు తిప్పిగానీ యివ్వకు."

"ఎప్పుడైతే నేం నా సరే—తీర్చం ?"

"అది నేరేమాట! అన్నగారి యి నీ విలవ లేదు. రెండు మన దగ్గర ఉన్నప్పుడు తాముందే ఇచ్చుకుని చేతులు కడుక్కుకూచుంటే—మిగతా ఇరవైరోజులూ ఎలాగడుపుతాం?" అన్నాను.

"అదేగా నా కొచ్చిన ప్రాబ్లద్దం?"

"స్టోర్సులో యిహ తేకు. వాడు వో యిరవైరోజులు మాచి వొచ్చి అడుగుతాడు. పైసెల అని వాయిదా పెయ్యి అప్పుడు చేతులోకి, పైకం రాలేదను. మళ్లీ రమ్మనుమ. వో పాతిక జమకట్టు. అల్లా నెమ్మదిగా అప్పులు తీర్చు."

"ఇంతా చేస్తే—"

"చేస్తే ఏముంది? ముప్పైరోజులూ డబ్బు వుంటుంది. చీటికిమాటికినీ అప్పులకూ చేబదుళ్లకూ పోఅక్కర్లేదు. ఇంకోటిస్తే?"

"అ."

"ప్రతి నెలా, అయిదో పదో ఏమైనా సరే వాడుకోకుండా దాచు."

"ఏం."

"ప్రాణాలమీదికి వొచ్చినప్పుడు అది ఆదుకుంటుంది" అన్నాను.

రామదాసు నా ఇనాగరల్ ఎడ్రస్ బహు ఇష్టంగా విన్నాడు. పెయ్యి సందేహాలు వొచ్చివుంటై. అడగాలని తెలెత్తి కూడా అడగలేదు.

"ఇదంతా చేస్తావా?" అని నిగద్దీశాను.

రేపు చెప్తానన్నాడు.

"విపరా వోరి! యింటులో కల్లా వొక్కటే చిక్కు. ట్రాం పాసు దగ్గిరనుంచీ ఒకేసారి కొనబూడదు. ఎప్పుడూ దూపాయికంటె ఎక్కువ దగ్గర వుంచుగోకూడదు. ఎవ్వరితోనూ కలిసి కాఫీ కతర్గూడదు." అన్నాను. తల ఊపాడు.

అబ్బాయి! మన కొచ్చే జీతాలూ చాలనివి. కొటాకమా, పులిలాంటివాణ్ణి పిల్లిని చేస్తోంది. మనం యిలాగా యుక్తిగా గాకపోతే- ఆశమ్మలూ వొశమ్మలూ దెప్పిపొడవడమూ, ప్రతి తుమ్మాయి జగ్గాయిగానూ పీలుచాటున గేలి చేయడమూ, ఎవడికి ఎవడు పెట్టి పోషిస్తున్నాడ్రా?" అన్నాను.

రామదాసు "నాజీతం తెచ్చి నీ చేతులో పోస్తాను; కొంప కడతేరుద్దూ" అన్నాడు.

నేను నవ్వాను. ఆనవ్వులో అది ఇచ్చే ప్రోత్సాహశక్తి వుండి తీరుతుంది.

"నోరేయి స్వామీ! నన్నగూడా బాగుకరును చేయరా అన్నాడు. సరేలే అన్నాడు. బాగపడి వొచ్చివుంటాడు. ఏరు రూపాయిలూ చేబదులూ చెయ్యనేలేదు. ఊరికేనే వెళ్లిపోతూడు. ఈ ఉపకారం చేద్దూ అంటూ నమస్కరిస్తూ వెళ్లాడు.

రామదాసు అనాడు కబురులే చేసి ఉంటే నే నింతగా ఇబ్బందిపడను. తరువాత తీర్చేశేనాడు. లేకపోతేలేదు. అమాయికంగా ఇవయ్యేసరికి నేను బాగా ఆశపడ్డ వళ్లో చొరుచుకుపోయాను. ఫస్టుతారీఖువాళ్లకు జీతాలు యిస్తారు. ఆసాయింత్రం అతన్ని సరాసరి ఆఫీసునుంచి మాయింటికి వచ్చి కలుసుకోవాలసిందని, ఫోనుచేశాను. వచ్చాడు. అతనిపర్సు ఉపాకున్నాను. జీతం అరవైరూపాయిలూ లెక్కచూచాను. ఒక్కరూపాయిమాత్రం యిచ్చి మిగతాది నాజేబులో పెట్టుకున్నాను. అతను, కాలిలో మల్లుతీస్తుంటే — పసిపిల్లలు గిలగిలలాడినట్లు గిలగిలలాడాడు. నేను చలించనేలేదు. రేపొద్దునే మీయింటికి వస్తానని చెప్పి, తిన్నతిన్నగా మాటలుచెప్పి గ్రేటాగారో బిటాహీపర్సుల ప్రకారం, బ్లడ్ అండ్ సాండులోని బుల్ ఫైటింగూ అని చెప్పాను. యింటికి పంపాను. మర్నాడుపొద్దున్నే నేను వాళ్లింటికి వెళ్లాను. నిద్రలేచాడు అప్పుడే.

"అన్నయ్యా మీరు మంచిపనిచేశారు; రాత్రి, నేనుమాడా శతవిధాలాపోరాను. బాంకులో కట్టించండి. అల్లాగన్నా ఐతే" అని మావాడిభార్య అంది. పాపం, అనసూయమ్మను చూస్తే నాకు ఇదౌతుంది. నవ్వుతూవుంటుంది ఆమెముఖం. ఈమద్రాసు కాపరం అంటూ వెళిశాక ఆవిడమెళ్లో నగలు హారతికర్పూరంలాగా హరించుకుపోయినై. యింకా నయం, మావాడు గిండీ రేసులూ అవీ మరిగాడుగాడు. యిల్లు సర్వమంగళం అయితే — అవేగామరి శరణ్యం! మావాణ్ణిహడకట్టుకుని బాంకుకు తీసుకెళ్లి, సేవింగ్స్ బాంకులో 55 కట్టించాను. మర్నాడే వెళ్లి అకౌంటు ఎత్తివేయవద్దనీ "ఈనెల యాభైరూపాయలతోనే ముప్పయి రోజులూ వెళ్లదియరా బాబూ" అని మరీ మరీ చెప్పివచ్చాను. మూడ్లెల్లుపైనై. వోరోజు మాఆవిడ వాళ్లింటికెళితే — ఆవిడ మామీద ఒకటే రుసరుసలాట. రామదాసు కనబట్టమే మానేశాడు.

ఆరునెలలుపైనై. స్టోర్సు, కిల్లీకొట్టు, చేబదుళ్లు అన్నీ తీర్చాడని విన్నాను. అమ్మయ్యా అని నిట్టూర్చాను.

గాలి ఎటుకు తిరిగింది. ఆనుర్నాడు రామదాసు నాదగ్గిరికి వచ్చాడు. వొస్తూనే కస్సుబుస్సుమంటుంన్నాడు. నేను ఏమేమో శాంతి సంప్రదింపులు చేశాను. వెయ్యి విమానాలు బక్కపెట్టున లేచినట్టున్నాడు వాడు.

"ఒరేయ్ స్వామీ, క్షమించాలిఅన్నాడు

'క్షమించాను' అన్నాను. వాడు నవ్వలేదు. నేనే నవ్వాను.

"స్వామిగారూ! మీదయవల్ల మాసంసారం బాగుపడింది" అన్నాడు.

నేను వొళ్లల్లా చెవులు చేసుకుని వింటున్నాను.

"తమ దయవల్ల మాహృదయాలు కల్లిగబ్బుకొడుతూనై" అన్నాడు.

నోటమాటరాక బెల్లంకొట్టిన రాయినైనాను.

"యింటా బయటా రోశాను. 'ప్రేనా' అనే బిరుదం దక్కింది. ఓ శనిమహారాజ్" అన్నాను.

నాకు తిక్కరేగింది. "అప్పులన్నీ తీర్చుకున్నావేమో. తిరెత్తుకు తిరుగుతున్నావేమో" అన్నాను.

వెటకారంగా ఇకిలించాడు రామదాసు. "చీరయినా శిరిపోరితేనేగాని తీసుకురానని యింటా; డబ్బుమూలుకున్నా అప్పులు తీర్చడని బయిటనగారా విసలేకచచ్చాను అన్నాడు."

"బహుశా నీపై అధికారానీ ప్రాప్తయిరును ఇకనైనా అట్టిపోయనమకుంటాను అన్నాను.

"నీ-పొరపాటు, తమ ఉపదేశంమండిన. అదిరరకు నాతోపాటు కష్టం సుఖంపంచుకొనేభార్యమాడా శ్రేష్ఠునైంది. చాలు, ఇకనన్ను వదలిపెట్టండి. బలుసాకు ఏళకైనా తింటూ బతుకుతాను! శనిమహారాజ్! నమస్తే" అంటూ రామదాసు వెళ్లిపోయాడు.

పందులాంటి సంసారాన్ని పాడుచేశానని అటు ఆవిడకు, ఇటు సుఖందక్కనీ లేదు, అమ్మో, వాడు మనిషా, శనా! అని దానూట! తెలుసు రక్తం మరి!

మనవశ-సంపద

(2 వ పేజీ తరువాయి)

జాతిగలపశువులు వృద్ధికావాలి

మనకి, బలమైన, ఆరోగ్యవంతమైన పశువులు కలిగిన యెద్దులూ, బాగా పాలిచ్చే ఆవులూ అవసరాలు కావాలి. బాగా, ఆరోగ్యంగావున్న యెద్దుల్నీ, బాగా పాలిచ్చేటి, మంచి ఆరోగ్యంగావుండేటి, కష్టమెరుగని కావిడీ ఆవుల అమ్మల్నీ జతపరిచేటి, చక్కటి కోడెదూడలూ, పెయ్యదూడలూ పుడ్తాయి.

ఆంబోతులు

వ్యవసాయశాఖవారు మంచిరకం ఆబోతుల్ని జిల్లాబోర్డులకి సప్లైచేస్తున్నారు. లివ్‌స్టాక్ గోప్రభువు ఆంబోతుల విషయంలో చాలా అభిమానంచూపాడు. పెద్ది ఆసామీలు, మామూలుగాయీ ఆబోతుల్ని పోషిస్తున్నారు. కాని, నిజంగాపోషించని వారే మూడువంతు లుంటారు. ఈపశువుల్ని వుపయోగించడంలో, డబ్బుకోసం కక్కుర్తిపడేవారిని నే నెరుగుదును. ప్రస్తుతం సప్లైఅవుతున్న యీ ఆంబోతులు పరిపోవు ప్రతిపల్లెనే ఒక్కొక ఆబోతువుండే స్థితిరావాలి.

కాని యిదంతేలేకైన విషయంకాదు. జాతిగల ఆంబోతులు వొక్కదాన్ని సృష్టించడం సంవత్సరాలపని. రోజుల్లో, నెలల్లో అయ్యేదికాదు. రెండుమూడుతరాలుగా, బలమైన ఆరోగ్యమైన పశువులు దొరకాలి అటువంటి యెద్దునీ, ఆవునీ మంచివంశం వాటిని, జతపరచాలి. అప్పుడు కాని తగిన సంతానంకలగదు.

మోతుబరులైన రైతులు

దేశంలో మందలకొద్దీగొడ్లున్న రైతులు లేకపోలేదు. యుఖాపాదార్లున్నారు. జమీందార్లున్నారు. ఆగ్రహారీకులున్నారు. వీరు యౌవనవయంలో యెంతోచేయొచ్చు.

తమగొడ్లను. దల్లో పాడిఆవులు రోజుకి యెంతెంత పాలిస్తున్నాయో వీరు రోజువారీగా లెక్కలు వుంచాలి. మందలోయే గొడ్లు రోగాలూ అవీరాకుండావున్నాయో గూడా వీరు తెలుసుకోవచ్చు. ఈవిషయంలో దగ్గిర్లోవున్న పశువైద్యశాఖ వుద్యోగాల్లో సంప్రదిస్తే మంచిది. సహజాలుగా, మందలోపీడి పశువుల్ని వీరు అమ్మరు. అందుచేత యేయే ఆవుసంతానం కొన్ని తరాలుగా యెలావుందో తెలుసుకోవడానికి గూడా మోతుబరులైనవారికి మంచి అవకాశాలున్నాయి. బలమైన, ఆరోగ్యంగా వున్న యెద్దుల్నీ, గొడ్డుమోతులుకాక, ఆరోగ్యంగావుంది బాగాపాలిచ్చే ఆవుల్నీ యీమందల్లోంచియేయాలి వీటిని మందలోగొడ్లనించి ప్రత్యేకించి వుంచాలి. వీటికి కలిగేసంతానం వృద్ధిచెయ్యడానికి ప్రయత్నించాలి. అప్పుడుగాని మంచిజాతిగల పశువులు దేశంలో వృద్ధికావు.

లింగోలు ఆవులు ప్రపంచంలో పేరుమోగాయి. బాగాపాలిస్తాయి. మైసూరు యెద్దులు అందమైనవి. ఇవన్నీ యీచుమంచూ దగ్గిరప్రాంతాలలో వున్నవి. ఒకేరకంవాతావరణికి అలవాటుపడ్డవి. లింగోలు ఆవులకీ, మైసూరు గిత్తలకీ యెటువంటి సంతానం కలుతుందో యెవరూ ప్రయత్నించినట్లులేదు రైతులూ, ప్రభుత్వంగూడా యిది గమనించాలని నామనవి.

తుదియ శ్రవణము

రోజువారీ కుణపటములు 1944-45 సం॥

వరుసగా నెలవేర్పుటకు నీలుచేసిన టెండర్లు నికాకోల్, విశాఖపట్టణం వార్తు, డిస్ట్రిక్టు బోర్డు ఇంజనీరుగారి ఆఫీసులో 4-4-1944 తేదీ — ॥ 4 గం॥లకు తీసివేయబడును. మిగతా వివరాలు పత్రికాధ్యక్షులగారి తెలిసికొనవచ్చును.

ఆర్. రామమోహనరావు,
డిస్ట్రిక్టుబోర్డు యింజనీర్,
విశాఖపట్టణం వార్తు, నికాకోల్

పర్గో - లాక్సు

బలేదనవారిదీర్ల, తిమిరా నుండును. పిత్తము, తలనొప్పి, కడుపులో వాయువు మొదలైనవాటిని కూలుకూలును.

ఏజెంట్లు కావలెను.

కాస్ - వటి

దద్దులను, రొంపలను గొంకు బాధలను పోగొట్టు దివ్యౌషధము.

శ్రీ ఆయుర్వేద సేవాశ్రమము

కలకత్తా - బ్రాంచి - కాకినాడ.

ఏజన్సీ వివరములకు :

మెస్సర్సు: గుడ్‌లక్ అండు కంపెనీ

సోల్ ఏజంట్సు, కాకినాడ.

LADIES! DELAYED?

Don't worry! Take 'KUMARI' (pills) to restore your period & prevent conception as desired! Speedy & harmless results!! Price Rs. 3. For obstinate cases Rs. 5. V. P. As. 12 extra:

Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Tollygunge: CALCUTTA

స్టాకిస్టులు: హారీ & సన్, 93 నైనాబజార్ రోడ్, మద్రాసు.

గొప్పరకం గడియారాలు

జూయల్ అండ్ లివర్ పిట్టింగు స్విస్ తయారింపు. వేళ సరిగా చూపును. 5 సంవత్సరాల వారంటీ. క్రోమియంతోను. నుండ్రపని లేక నలుదరలను చేతిగడియారము రూ. 13-8. నులురకము రూ 15-8. స్త్రీలవైజ్ రూ 18. రోలుగోల్డు రూ 21. లేడీస్ వాచ్ రూ 24. నులురకం రూ 29. కోలుగోలు 10 సం॥ రూ 34. నులురకం రూ 38. పోస్టేజి అ 10 మేరు వి 2 గడియారాలకైన ఉచితము. స్టాక్ వుండేవన్నీ పంపబడును. ప్రతి ఆర్డరుకు 1 బహుమతి ఉచితం.

JUBILEE WATCH Co.,
Post Box No 12213 Calcutta (A. P)

మదనకామేశ్వర లేహ్యం

నీరసము, నిస్త్రాణ, నపుంసకత్వము, శుక్ర నష్టము, అతిమూత్రము హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, జ్ఞాపకశక్తిని కలిగించును 2 డబ్బీలు కలవు. 20 గుళికలు డబ్బి రు. 1/12. వి. పి. రు. 0-9-0. వ్యాధులకు ఉచితము.

పి. శ్రీ పి అండ్ కంపెనీ,

సోలు ఏజంట్లు: నూకాలు, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ముదరాన బ్రాంచి:—7, పినమొదలివీధి, జార్జిటౌన్. పెద్దమొత్తాలకు ఎడుగుగ.

ప్రకటన

చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకా తిరుపతికర్నాలవీధిలో ప్రకృతం కాపురముండు శ్రీమాన్ తిరుమల తిరుపతి దేవస్థానం కుమారుడైన కుమారస్వామి బంగారు ప్రణతార్థి సూరాచార్యులవారి కుమార్లు శ్రీ రంగాచార్యులు వారు ప్రజలందరికిన్ని తెలియపరచడము యేమనగా, నాకు కె. కె. బంగారు బుచ్చి వెంకటాచార్యులు అను 23 సం॥రములు వయస్సుగల కుమారుడు ఒకడు వుంటున్నాడు. వానికి సుమారు 2 సం॥రముల కాలముగా దేహములో జబ్బు యేర్పడి మెదడు చెడి మనస్సు వికలతతో నా కుటుంబ సంబంధమయిన స్థిరచర సొత్తులను యితరులకు యిజారాలు ధూమములు వగైరాలు పట్టాలకు యిచ్చేటట్టున్ను మరిన్ని ప్రామిసరీనోట్లు వగైరాలు వ్రాయించి యిచ్చి పైకం తీసుకొనేటట్టున్ను తెలియవస్తూ యుంటున్నది. సదరు ఆసామి యిదివరలో యేవిధమయిన యిజారాపత్రములు ప్రామిసరీనోట్లు పట్టాలు వ్రాయించి యిచ్చివుండినప్పటికిన్ని అవిన్ని యీరోజు చేయదలచి చేసినప్పటికిన్ని వాట్లయొక్క రైటుకుగాని నా కుటుంబ ఆస్తిని బద్ధపరచజాలవు. కావున సదరు ఆసామివల్ల పై విధముగా వ్రాయించుకొన్న ఎవ్విధమయిన రికార్డు కాని చెల్లజాలవనే సంగతులు యిందు మూలముగా తెలియజేయుచున్నదనికి తెలియచేయుచు మనుచున్నది. 27-3-44 తేదీన నేను సదరు వానికి నోటీసు ద్వారా గానున్ను తెలిపియుంటున్నాను.

శ్రీ తి॥ తి॥ కో॥ కు॥ కుమారస్వామి బంగారు శ్రీ రంగాచార్యులవారు.

శ్రీమద్భగవద్గీత

కర్దమదైంపు నల రూపా. 2-0-0.

ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.